# అప్పులు తెచ్చినం.. సగం తీర్చినం

*అప్పు చేయకుండా ప్రభుత్వాన్ని నడిపితే సంతోషం*

*కాంగ్రెస్ పాలనలో జనరేటర్లు లేని షాపుల్లేవు*

- విద్యుత్తు సంస్థల అప్పులను అవే తీరుస్తాయి
- అప్పులని భయపడితే పరిస్థితి ఇలా ఉండేదికాదు
- విద్యుత్తు ఒప్పందాలపై విచారణ చేస్తే సంతోషం
- కడిగిన ముత్యంలా మా నిజాయితీని నిరూపిస్తాం
- విద్యుత్తుపై లఘుచర్చలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

## అసెంబ్లీ ముచ్చట్లు

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు రంగాన్ని బలోపేతం చేసేందుకు అప్పులు తెచ్చామని.. తెచ్చిన అప్పులను సగానికిపైగా తీర్చేశామని విద్యుత్తుశాఖ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం 50 వేలకోట్లకు పైగా అప్పులు తీర్చిందని, మిగిలిన అప్పులను విద్యుత్తు సంస్థలే తీర్చుకుంటాయని చెప్పారు. శాసనసభలో విద్యుత్తు రంగంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా బీఆర్‌ఎస్ నుంచి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్తు పరిస్థితిని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పు చేయకుండా.. అప్పులు తీసుకోకుండా ప్రభుత్వాన్ని నడుపుతామమంటే సంతోషమని అన్నారు. తాము ఇక నుంచి అప్పులే చేయమన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, ఇదే తరహాలో పురోగమించాలని సెటైర్లు వేశారు. సభలో ఉన్న ప్రతి ఒక్కరికి అప్పులున్నాయి.. అప్పులున్నంత మాత్రం మనందరం చెడ్డవాళ్లమా? అని ప్రశ్నించారు. అప్పులు లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్తు సంస్థల ఆస్తులు 44,438 కోట్లుంటే.. అప్పు 22,423 కోట్లు ఉండేదని, ఇప్పుడు అప్పులు 81,016 కోట్లు కాగా.. ఆస్తులను 1,37,570 కోట్లకు పెంచామని వివరించారు. తెచ్చిన అప్పుతో ఎక్కడా నష్టం జరగలేదని స్పష్టంచేశారు. దేశంలో అన్నిరంగాలకు 24 గంటల విద్యుత్తును అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఈ విషయాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందని గుర్తుచేశారు.

### కిరోసిన్ దీపాలతో చదువులు

కాంగ్రెస్ పాలనలో పిల్లలకు పరీక్షలు వస్తున్నాయంటే.. పెద్దలకే పెద్ద పరీక్షగా ఉండేదని జగదీశ్‌రెడ్డి గుర్తుచేశారు. 'పరీక్షలు వస్తున్నాయంటే కిరసనాయిల్ దేవులాడటం.. క్యాండిల్స్ కొనుక్కొచ్చుకునే పరిస్థితి ఉండేది. నేను పదో తరగతి చదువుకున్నప్పటి నుంచి నా పిల్లలు పదో తరగతి చదువుకునే వరకు ఇదే పరిస్థితి కొనసాగింది. సభలోని అనేకమంది సభ్యుల ఇండ్లల్లో ఇదే పరిస్థితి ఉండేది. ఒకప్పుడు పల్లెల్లో నీళ్ల కోసం బోరు బావి దగ్గరికి పోయాక కరెంటు పోతే.. ఎన్ని గంటలు అక్కడే ఉండాలో తెలియని పరిస్థితి. బిందెడు నీళ్లు లేకుండా ఇంటికి పోతే వంటకు ఎసరు పెట్టే పరిస్థితి ఉండేదికాదు. ఆనాడు పరిశ్రమలు, వాణిజ్యం, వ్యాపార రంగాలు, జనరేటర్ లేని ఏ ఒక్క షాపు, ఇన్వర్టర్ లేని ఇల్లు ఉండేదా?' అని ప్రశ్నించారు. ప్రపంచంలో పారిశ్రామికవేత్తలు ధర్నా చేసిన మొదటి సందర్భం సమైక్య పాలనలోనే హైదరాబాద్‌లో జరిగిందని, ఇదో ప్రపంచ రికార్డు అని గుర్తుచేశారు. ఆనాడు ఊర్లల్లోకి పోతే విద్యుత్తు అధికారులను పంచాయతీ ఆఫీసుల్లో నిర్బంధించే పరిస్థితులుండేవని తెలిపారు. 'మా హయాంలో అర ఎకరం కూడా ఎండలేదు. విద్యుత్తు కోసం ధర్నాలు చేసే అవకాశమివ్వలేదు. ఒక్క రోజు కూడా పవర్ హాలిడే ఇవ్వలేదు' అని స్పష్టంచేశారు.

### నాడు ఇరవై ఎకరాలున్న రైతు కూడా కూలీగా..

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతాంగం పరిస్థితి దారుణంగా ఉండేదని జగదీశ్‌రెడ్డి గుర్తుచేశారు. బండెడ్లు అమ్మడం నుంచి రైతుల పరిస్థితి మొదలైతే.. చివరకు పుస్తెలు అమ్ముకునే దుస్థితి ఉండేదని విమర్శించారు. ఏ భూమిలో అయితే బోరు వేసిండ్రో.. ఆ భూమినే అమ్ముకునే దుస్థితి ఆనాడు ఉండేదని అన్నారు. 10, 20 ఎకరాలున్న రైతులు హైదరాబాద్‌కు కూలీకి వచ్చిన పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. దేశంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు వెంబడి పార, గడ్డపార పట్టుకుని పోతుంటే వాళ్లను ఆపి ఏ ఊరు అని అడిగితే పాలమూరు అని చెప్పేవారని తెలిపారు. 2014 తర్వాత ఎక్కడైనా విద్యుత్తు దొరికినా.. దానిని సరఫరా చేయడానికి రాష్ట్రంలో వ్యవస్థలేని దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. 'నాడు ఉత్తర– దక్షిణ విద్యుత్తు నెట్‌వర్క్ మధ్య అనుసంధానం లేదు. 33/11 కేవీ సబ్‌స్టేషన్ నుంచి కరెంటు ఇవ్వాలంటే 3 గంటలకు మించి ఒక ఫీడర్‌లో ఇచ్చే అవకాశం ఉండకపోయేది. 133, 220, 400 కేవీ సబ్‌స్టేషన్లు లేకపోవటంతో అందుబాటులో విద్యుత్తు ఉన్నా బ్యాక్‌డౌన్ చేయాల్సిన పరిస్థితి ఉండేది. రైతాంగానికి వరుసగా 6 గంటల కరెంటు ఇవ్వగలమా? అని ఆనాడు విద్యుత్తు ఉద్యోగులకు ఓ కల ఉండేది. కానీ ఇవాళ 24 గంటలు ఇవ్వాలని నిర్ణయించిన మరుక్షణం ఎక్కువగా సంతోషించింది విద్యుత్తు ఉద్యోగులే. ప్రస్తుత సీఎం పార్టీ (టీడీపీ) అధికారంలో ఉన్నప్పుడు.. విద్యుత్తు కోసం నేటి ఉప ముఖ్యమంత్రి పార్టీ ధర్నాలు, రాస్తారోకోలు చేసింది. ఇదే అసెంబ్లీలోకి ఎండిపోయిన వరి, మక్క కంకులు, పత్తి చేలు తీసుకొచ్చింది. ఉప ముఖ్యమంత్రి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీఎం పార్టీ కూడా అలాగే చేసింది. సభలో ఆ ఘటనలు నిత్యకృత్యాలుగా ఉండేవి. కానీ పదేండ్ల మా పాలనలో ఒక్కరోజు ఇలాంటి అవకాశం లేకుండాచేశాం' అని చెప్పారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి

### భయపడితే.. పరిస్థితి ఇలా ఉండేదికాదు..

విద్యుత్తు సంస్థల వద్ద డబ్బుల్లేకపోవడం.. అధికంగా విద్యుత్తు అందించాల్సి రావడం వల్లే అప్పు తెచ్చామని జగదీశ్‌రెడ్డి తెలిపారు. తెచ్చిన అప్పులో సగానికి పైగా తీర్చేశామని స్పష్టం చేశారు. 'ఉమ్మడి పాలకులు ఇచ్చి పోయిన రూ.22 వేల కోట్లను పక్కనపెడితే.. మేం తీసుకొచ్చిన అప్పుల్లో సగానికి పైగా తీర్చేశాం. కాంగ్రెస్ వాళ్లలా.. అప్పు అయితే ఎలా అని భయపడుతూ కూర్చుంటే ఈ రోజు రాష్ట్ర పరిస్థితి ఇలా ఉండేది కాదు. ఇప్పుడు ప్రపంచంలో ఏ సంస్థ పెట్టుబడులు పెట్టాలన్నా.. తెలంగాణవైపు, హైదరాబాద్ వైపే చూస్తున్నాయి. మేమిచ్చిన 24 గంటల నిరంతరాయ విద్యుత్తే ఇందుకు ప్రధాన కారణం. మన బతుకు లిఫ్టుల మీదే ఆధారపడి ఉన్నది. ఈ రోజు మంచినీళ్లు రావాలన్నా.. వ్యవసాయం పురోగమించాలన్నా విద్యుత్తే కావాలి. అందుకే మేము మొదట విద్యుత్తు రంగాన్ని అభివృద్ధి చేశాం. ఈ రోజు తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందంటే కారణం విద్యుత్తే' అని చెప్పారు.

### నిరంతర విద్యుత్తు కొనసాగిస్తారా?

కేంద్రప్రభుత్వం టన్ను బొగ్గుకు రూ.400 చొప్పున గ్రీన్ సెస్సు వేయడం, బొగ్గు ధర టన్నుకు రూ.800 పెరగడం, రైల్వే రవాణా చార్జీలు పెంచడం వంటి కారణాలతో డిస్కంలు ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తున్నదని జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఎన్ని సమస్యలు ఎదురైనా పదేండ్లలో విద్యుత్తు రంగంలో అద్భుత విజయాలు సాధించామని చెప్పారు. 'గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్లనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వగలిగిందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. మరి కాంగ్రెస్ పాలించిన ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో మీ ప్రభుత్వాలు ఎందుకు 24 గంటల కరెంటు ఇవ్వలేకపోయాయి? అక్కడ కాంగ్రెస్ ఇవ్వలేకపోవడాన్ని బట్టే ఇక్కడ బీఆర్‌ఎస్ ప్రభుత్వ సామర్థ్యం ఏమిటో అర్థమవుతుంది. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్తు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నదా? 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు తెలుపు రేషన్ కార్డుదారులకు ఎప్పటినుంచి ఇస్తారో తెలపాలి. రైతుల మోటర్లకు మీటర్లు పెట్టకూడదని కోరుతున్నాం. దీనిపై ప్రభుత్వ వైఖరి తెలియజేయాలి. విద్యుత్తు ధరల భారాన్ని ప్రజలపై మోపకుండా ఇలాగే కొనసాగిస్తారా లేదా? స్పష్టం చేయాలి' అని డిమాండ్ చేశారు.

### రైతులకు నష్టం జరగకుండా విద్యుత్తు సరఫరా

తెలంగాణ వచ్చేనాటికి విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,700 మెగావాట్లు మాత్రమే ఉన్నదని జగదీశ్‌రెడ్డి తెలిపారు. కాలువలపై మోటర్ల ఏర్పాటుకు అనుమతివ్వడం, కొత్త బోర్ల ఏర్పాటుతో కనెక్షన్లు పెరిగినట్టు చెప్పారు. చెక్‌డ్యామ్‌ల ద్వారా కనెక్షన్లు పెరిగాయని అన్నారు. '2013–14లో రెండు పంటలు కలిపి 40 లక్షల టన్నుల ధాన్యం సేకరిస్తే, గత ఏడాది రెండు కోట్ల 30 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించాం. విద్యుత్తు వినియోగం, పంట సాగు పెరిగిందనడానికి ఇదే సాక్ష్యం. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు 19.22 గంటలు కరెంటు సరఫరా చేసినట్టు శ్వేతపత్రంలో పేర్కొన్నారు. 2018 నుంచి 2023 ఏప్రిల్ వరకు 24 గంటల కరెంటు ఇచ్చినట్టు ప్రభుత్వమే ఒప్పుకొన్నది. 2014లో విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,772 మెగావాట్లు ఉంటే, నేడు 19,475 మెగావాట్లు ఉన్నదని శ్వేతపత్రంలో చెప్పారు. ఇది కూడా వాస్తవమే. కేటీపీపీ 30 శాతం గతంలో పూర్తికాగా, మేము అధికారంలోకి వచ్చాకే 70 శాతం పూర్తయింది. 600 మెగావాట్ల కొత్తగూడెం ప్రాజెక్టు పూర్తిగా మేమే చేపట్టి పూర్తిచేసినం. భద్రాద్రి ప్రాజెక్టుకు సంబంధించి బీహెచ్‌ఈఎల్, బుల్స్ సంస్థకు మధ్య వ్యవహారం. అందులో గత ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు. భద్రాద్రి ప్రాజెక్టులో ఒక్క రూపాయి కూడా నష్టం లేదు. ఎన్‌జీటీ కేసు వల్లనే అది ఆగిపోయింది. విద్యుత్తుపై విచారణకు ఆదేశిస్తామని ప్రభుత్వం చెప్పటం సంతోషకరం. తాము కడిగిన ముత్యంగా నిరూపించుకొంటాం' అని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఏ విచారణకైనా నేను రెడీ

- *జగదీశ్‌రెడ్డి రూ. 10వేల కోట్లు తిన్నారన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి*
- *దోషులు తేల్చాలన్న మాజీమంత్రి*

*జగదీశ్‌రెడ్డి వర్సెస్ కోమటిరెడ్డి*

*హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): యాదాద్రి పవర్ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద కుంభకోణమని, బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో విద్యుత్తుశాఖమంత్రిగా పనిచేసిన జగదీశ్‌రెడ్డి రూ.10వేల కోట్లు తిన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. యాదాద్రి పవర్ ప్రాజెక్టును టెండర్ పిలవకుండా ఇవ్వడమే పెద్ద కుంభకోణమని ఆరోపించారు. జగదీశ్‌రెడ్డి పవర్‌ప్లాంట్‌లో సబ్ కాంట్రాక్టర్ అని, మిర్యాలగూడ ఎమ్మెల్యేకు ఇందులో వాటా ఉందని ఆరోపించారు. నిజానికి విద్యుత్తుపై జగదీశ్‌రెడ్డికి ఏమీ తెలియదని, అంతా సీఎండీ ప్రభాకర్‌రావే నడిపించారని, బీఆర్‌ఎస్ నేతలకు ఆయన దోచిపెట్టారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిపి ఎవరు ఎంత తిన్నారో కక్కిస్తామని, ఎవ్వరినీ వదలబోమని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ సర్కారు ఎన్నడూ 24 గంటల కరెంటు ఇవ్వలేదన్న విషయం సబ్‌స్టేషన్లకు వెళ్లి లాగ్ బుక్‌లు చూస్తే తెలుస్తుందని పేర్కొన్నారు. రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగింది కాబట్టే విద్యుత్తు సంస్థ నష్టాల్లో ఉందని విమర్శించారు. ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ పేటెంట్ అని వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.*

### తేల్చకుంటే ఆరోపించిన వారిని శిక్షించాలి

*మంత్రి వెంకట్‌రెడ్డి చేసిన ఆరోపణలపై జగదీశ్‌రెడ్డి దీటుగా స్పందించారు. ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో కానీ, లేదంటే కమిషన్‌తో కానీ వెంటనే విచారణ జరిపించాలని కోరారు. న్యాయ విచారణకు సైతం సిద్ధమని సవాలు విసిరారు. విచారణ జరిపించి దోషులెవరో తేల్చాలని, లేకపోతే సభలో అసంబద్ధమైన ఆరోపణలు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. పనికి మాలిన, అర్థంలేని మాటలని తాను ఇంతకాలం పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు సభలో మాట్లాడటంతో విచారణకు సిద్ధమని స్పష్టం చేశారు.*



నిజామాబాద్ జిల్లా రుద్రూర్‌లో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పోచారం

## 'కల్యాణలక్ష్మి'తో ఆడబిడ్డలకు భరోసా

- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం..
- 206 మందికి చెక్కుల పంపిణీ

రుద్రూర్, డిసెంబర్ 21 : ప్రతి గ్రామంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులను ఎంపిక చేసే బాధ్యత సర్పంచులు, ఎంపీటీసీలదేనని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో రుద్రూర్, కోటగిరి, పొతంగల్, వర్ని, చందూర్, మోస్రా మండలాలకు చెందిన 206 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆర్థిక భరోసా ఇస్తున్నాయని తెలిపారు.

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నెల 9న ప్రారంభమైన అసెంబ్లీ, 21 సాయంత్రం 7.30 గంటల వరకు కొనసాగింది. మొత్తం ఆరు రోజుల్లో 26 గంటల 33 నిమిషాలపాటు సమావేశాలు జరిగినట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. 19 మంది ఎమ్మెల్యేలు ప్రసంగించారు.రెండు అంశాలపై స్వల్ప కాలిక చర్చలు జరిగాయి. సభలో కాంగ్రెస్‌కు 64 మంది ఎమ్మెల్యేలు, బీఆర్‌ఎస్‌కు 39, బీజేపీకి 8, ఎంఐఎం ఏడుగురు, సీపీఐ తరపున ఒక ఎమ్మెల్యే ఉన్నట్టు స్పీకర్ ప్రకటించారు.








Kia is all about you and making your experience with us better every day. That's why we're keeping our doors open after your working hours. Come visit us for a truly inspiring experience and get great benefits too!

Exclusive ownership benefits for the Sonet* up to ₹1 14 000

Special Customer Benefits | Extended Warranty for 5 years with benefits | Maintenance Package for 3 years with benefits | Competitive Interest Rate | Zero Down Payment Nil processing/ part payment charges* | Exchange Benefits

Exclusive ownership benefits for the Carens* up to ₹79 300

Special Customer Benefits up to ₹50 100 | Special Accessories Festive Pack with benefits of ₹9 600* | Competitive Interest Rate | Zero Down Payment Nil processing/ part payment charges* | Additional Benefits for select corporates up to ₹19 600

Book your favorite Kia Seltos in December and enjoy priority delivery.

Kia cars now available through Canteen Stores Department (CSD).

Book your favorite Kia at your convenience till midnight (from 20th Dec till 26th Dec)

For more information, visit our dealership or contact:
1800 108 5000 | 093195 91407 | www.kia.com/in | Book Kia
kiacare@kiaindia.net | Look for "Kia India"

Malik Kia
Karimnagar
Tel: 7730911111

*T&C Apply. **Limited Period Offer. 3 year standard warranty & 2 year extended warranty. #Service inclusion as per periodic maintenance schedule defined in the owner's manual under normal driving conditions and applicable up to 3 years/ 30 000 km whichever is earlier. ^With select partners banks only. ~Special accessory package is applicable on all trims (chrome kit). The product shown is for representation purposes only. Actual features, colors and specifications may not be part of standard fitment and may vary. Kia India Pvt. Ltd. (Formerly known as Kia Motors India Private Limited) reserves the right to make any changes with respect to the trims, colors, specifications, and other details of any model as mentioned or to modify/ discontinue any offer/scheme/service without prior notice. For more details, visit your nearest Kia dealership. Kia urges you to follow traffic rules. These are meant to keep you safe on roads.